
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం | శనివారం | 16.02.2025

విలేఖరులు కావలెను





కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- సర్వేకు దూరంగా మూడు లక్షల కుటుంబాలు
- వారి కోసం ప్రభుత్వం మరో అవకాశం
- ఈ నెల 16 నుంచి 28 తేదీ వరకు గణన
- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్
- 040-21111111 నంబర్ ఏర్పాటు
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజులపాటు సర్వే
- బీసీలను తగ్గించే కుట్ర అంటూ ప్రతిపక్షల ఆరోపణ
- రీ సర్వే వైపు మొగ్గు చూపిన సర్కార్

కలంజ్యోతి, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు 50 రోజుల పాటు నిర్వహించిన కులగణనలో మూడు లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు చేసుకోలేదు. దాంతో వారందరి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారు ఫిబ్రవరి 16 నుంచిఈ నెల 28వ తేదీ వరకు కులగణన రీ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆదివారం నుంచి జరిగే ఈ రీ సర్వే.. కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 04021111111 ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుంది. ఇప్పటి వరకు కులగణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్‌కు కాల్ చేసి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.




3లో

# కులగణన రీ సర్వే

## నేటినుంచి ప్రారంభం





2లో

### తవ్వే కొద్దీ బయటపడుతున్న గచ్చిబౌలి ఏడీఈ అక్రమాస్తులు



2లో


### చికెన్ లవర్స్‌కు షాక్!

రాష్ట్రానికి చికెన్, గుడ్లు బంద్!

### కలెక్టర్ పేరిట నకిలీ ఫేస్ బుక్ ఖాతా


2లో






2
కలంజ్యోతి
ఆదివారం 16.02.2025

# కలెక్టర్ పేరిట నకిలీ ఫేస్ బుక్ ఖాతా






**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో ఉన్న నకిలీ ఫేస్ బుక్ ఖాతాలను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ అభిలాష తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో కొందరు నకిలీ ఫేస్ బుక్ ఖాతాలను సృష్టించారని, ఆయా ఫేస్ బుక్ ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించొద్దని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పేరుతో, ఫొటోలతో ఉన్న ఫేస్ బుక్ ఖాతాలు నకిలీవని, ఈ నకిలీ ఫేస్ బుక్ ఖాతాలపై ఇప్పటికే ఎస్పీకి ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించినట్లు తెలిపారు. ప్రజలందరూ నకిలీ సోషల్ మీడియా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.




## తవ్వే కొద్దీ బయటపడుతున్న
# గచ్చిబౌలి ఏడీఈ అక్రమాస్తులు

- **రూ.100 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టిన సతీష్ రెడ్డి**
- **రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఏడీఈ**
- **ఆయన నివాసంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు**
- **ఏడీఈ నివాసంలో స్థిరాస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం**



**కలంజ్యోతి, హైదరాబాద్ :** లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం అని తెలిసినప్పటికీ లంచావతారులు మారడం లేదు. లంచ రహిత సమాజం కోసం పాటుపడాల్సిన అధికారులు అడ్డదార్లు తొక్కుతున్నారు. ఏసీబీ అధికారులు లంచగొండుల భరతం పడుతున్నప్పటికీ అడ్డుకట్టపడటం లేదు. కాగా.. మరో అవినీతి తిమింగళం బయటపడింది. గచ్చిబౌలి ఏడీఈ అక్రమాస్తులు తవ్విన కొద్దీ బయటపడుతున్నాయి. రూ.100 కోట్లకు పైగా ఆస్తులను ఏడీఈ సతీష్ రెడ్డి కూడబెట్టాడు. కాగా..
శనివారం రూ.50 వేలు లంచం తీసుకుంటూ సతీష్ రెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. దీంతో శనివారం నుంచి ఆయన నివాసంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు.. హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఓపెన్ ప్లాట్లు, విల్లా, భవనాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా.. ఏడీఈ నివాసంలో స్థిరాస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం సతీశ్‌రెడ్డిని అధికారులు రిమాండ్‌కు తరలించారు.

# చికెన్ లవర్స్‌కు షాక్!



**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణలో ఆదివారం వచ్చిందంటే చాలా కుటుంబాలు చికెన్, మటన్, గుడ్లు వంటకాలు ఖచ్చితంగా తింటాయి. అయితే ఈ ఆదివారం (Chicken Lovers) చికెన్ ప్రియులకు షాక్ తగిలేలా ఉంది. మార్కెట్లో చికెన్, గుడ్లు తక్కువగా లభించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు రాష్ట్రాల్లో అత్యంత వ్యాధికారక ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా కేసులు నమోదవుతున్నాయని నివేదికలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణలోకి ప్రవేశించే అన్ని కోళ్ల వాహనాల కదలికలను పశుసంవర్ధక శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. రాష్ట్రానికి వచ్చే వాహనాల్లో వ్యాధి కలిగిన కోళ్లు, గుడ్లు, వచ్చే అవకాశం ఉండటంతో తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఆదివారం కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ జిల్లాల నుంచి ప్రతి వారం పెద్ద ఎత్తున కోళ్ల సరఫరా అవుతుంటాయి. దీంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఆ వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రభుత్వం అలెర్ట్ అయింది. ఆదివారం రాష్ట్రానికి పొరుగు రాష్ట్రాల చికెన్, గుడ్లు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఈ క్రమంలోనే సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పశుసంవర్ధక శాఖ ప్రత్యేక నిఘా పెట్టింది. కాగా, అన్ని జిల్లా కలెక్టర్లకు ఇన్‌ఫ్లుఎంజా (హెచ్‌పీఏఐ) నివారణ గురించి కోళ్ల పెంపకందారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

### జూపార్క్‌లో చికెన్, గుడ్లు నిలిపివేత

హైదరాబాద్‌లోని జూ పార్క్ మాంసాహారం తినే జంతువులకు కోళ్లు, గుడ్ల సరఫరాను నిలిపివేసినట్లు తెలిసింది. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో పులులు, సింహాలు లాంటి మాంసాహారం జంతువులకు చికెన్, గుడ్లు బదులుగా మటన్, గొడ్డు మాంసం, పంది మాంసం ఇస్తున్నట్లు సమాచారం.

కలంజ్యోతి 3
ఆదివారం 16.02.2025 Local News




## డీఎస్సీ 2008 ధ్రువీకరణ పత్రాల
# పరిశీలన పూర్తి

**కలంజ్యోతి, నిర్మల్ :** పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు డీఎస్సీ 2008 అభ్యర్థులకు నిర్మల్ జిల్లాలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ పూర్తయ్యాయి. నిర్మల్ జిల్లాకు మొత్తం 20 మంది అభ్యర్థులు ఎంపిక కాగా ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు 17 మంది హాజరు అయ్యారు. ఇద్దరు గైర్హాజరు కాగా, ఒకరు నాట్ విల్లింగ్ ఇచ్చారు. మొత్తం 17 మంది అభ్యర్థుల ధృవపత్రాలను గెజిటెడ్ అధికారుల ద్వారా పరిశీలింజేశారు. కలెక్టర్ అనుమతి మేరకు ఖాళీలను చూపి, కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. వీరికి కాంట్రాక్టు పద్ధతిలో నిర్దిష్ట వేతనం రూ.31,040తో ఈ సంవత్సరానికి నియామకం చేస్తారు. వారు సంవత్సర కాలానికి అగ్రిమెంట్ బాండ్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి ఏటా ఇలాగే బాండ్ తీసుకుని కాంట్రాక్ట్ పద్ధతిలో వారిని కొనసాగించడం జరుగుతుందని డీఈఓ రామారావు తెలిపారు. అభ్యర్థులకు 1:1 పద్ధతిలో చూపిన ఖాళీల నుంచి వారు, వారికి నచ్చిన ప్లేస్ ను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఆదివారం వారు ఆయా పాఠశాలలో విధులలో చేరాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ సూపరింటెండెంట్లు వెంకటరమణ, శ్రావణి, విద్యాశాఖ సమన్వయకర్తలు రాజేశ్వర్, ప్రవీణ్, నర్సయ్య, పరిశీలన అధికారులు శేఖ్ హుస్సేన్, విజయకుమార్, అభ్యర్థులు పాల్గొన్నారు.

# కులగణన రీ సర్వే

- నేటి నుంచి ప్రారంభం
- సర్వేకు దూరంగా మూడు లక్షల కుటుంబాలు
- వారి కోసం ప్రభుత్వం మరో అవకాశం
- ఈ నెల 16 నుంచి 28 తేదీ వరకు రీ సర్వే
- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్
- 040-21111111 నంబర్ ఏర్పాటు
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజులపాటు సర్వే
- బీసీలను తగ్గించే కుట్ర అంటూ ప్రతిపక్షల ఆరోపణ
- రీ సర్వే వైపు మొగ్గు చూపిన సర్కార్



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు 50 రోజుల పాటు నిర్వహించిన కులగణనలో మూడు లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు చేసుకోలేదు. దాంతో వారందరి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. కుల గణనలో వివరాలు నమోదు చేసుకొని వారు ఫిబ్రవరి 16 నుంచిఈ నెల 28వ తేదీ వరకు కులగణన రీ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆదివారం నుంచి జరిగే ఈ రీ సర్వే.. కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040 21111111 ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుంది. ఇప్పటి వరకు కులగణనలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్‌కు కాల్ చేసి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

**బీసీలను తగ్గించే కుట్ర అంటూ ప్రతిపక్షల ఆరోపణ..**

ఇదిలా ఉంటే గత సంవత్సరం నవంబర్ 9 న ఈ కుల గణన సర్వేను ప్రారంభించిన ప్లానింగ్ కమిషన్ దాదాపు 50 రోజుల పాటు ప్రజల వివరాలను సేకరించారు. 50 రోజుల తర్వాత నివేదికను తయారు చేసిన ప్లానింగ్ కమిషన్ ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందించారు. అనంతరం ప్లానింగ్ కమిషన్ నివేదికు ఆమోదం తెలిపిన సబ్ కమిటీ, కేబినెట్ కు పంపింది. ఆ తర్వాత ఫిబ్రవరి 4 ఉదయం కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం సభలో దీనిపై చర్చించారు. ఈ క్రమంలో కులగణన తప్పుల తడకగా ఉందని.. బీసీలను తగ్గించే కుట్ర జరుగుతోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేశాయి.

**ఎటూ తేలని బీసీల లెక్కా..**

ఈ నివేదిక ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర జనాభా 3,54,77,554 గా ఉందని.. ఇందులో మొత్తం కుటుంబాలు 1,12,15,134 ఉన్నాయని తెలిపారు. ఇందులో బీసీల జనాభా 1,64,09,179 మంది ఉన్నారని ఇది మొత్తం జనాభాలో 46.25 శాతం ఉందన్నారు. అలాగే ఎస్సీలు 61,84,319 మంది ఉన్నారని.. ఈ సంఖ్య మొత్తం జనాభాలో 17.43 శాతం, ఎస్టీలు 37,05,929 మంది ఉండగా మొత్తం జనాభాలో 10.45 శాతం ఉంటుంది. అలాగే ముస్లీంలను రెండు వర్గాలుగా విభజించారని అందులో బీసీ ముస్లింలు 35,76,588 ఉండగా.. 10.85 శాతం, ఓసీ ముస్లింలు 8,80,424 మంది ఉండగా.. 2.48 శాతం అని.. మొత్తం ముస్లిం జనాభా తెలంగాణలో 12.56 శాతానికి చేరుకున్నట్లు తెలిపారు. అలాగే ఓసీల జనాభా శాతం 15.79 శాతంగా ఉన్నారు. ఈ కుల గణన సర్వేలో 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలుంటాయి. వివిధ స్థాయిలో ఉన్న టీచర్లుగా ఉన్న వారితో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగుకు ఎన్యుమరేటర్లను ప్రభుత్వం నియమించింది.



## సంగారెడ్డి జిల్లాలో దారుణం
### కూతురిని ప్రేమిస్తున్నాడని యువకుడిని హత్య చేసిన తండ్రి

**కలంజ్యోతి, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తన కూతురిని ప్రేమిస్తున్నాడని ఓ వ్యక్తిని హత్య చేశాడు తండ్రి. మెగ్యానాయక్ తండాలో 9 తరగతి చదువుతున్న బాలికతో చనువుగా ఉండటంతో దశరథ్(26) పై తండ్రి కక్ష పెంచుకున్నాడు. దీంతో.. తట్టుకోలేక ఆ వ్యక్తిని హత్య చేశాడు. నిజాంపేట మండల శివారు అటవీ ప్రాంతంలో యువకుడి మృతదేహాన్ని తగలబెట్టినట్టు సమాచారం.. అయితే.. దశరథ్‌ను చంపిన అనంతరం నిందితుడు గోపాల్ నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. మరోవైపు.. దశరథ్ కోసం కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. వ్యక్తి మృతదేహం కోసం రోడ్డుపై బైఠాయించారు. కాగా.. దశరథ్ నాలుగు రోజుల నుంచి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మృతుడు దశరథ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన భర్త కనిపించడం లేదంటూ దశరథ్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో.. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.





# సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడు



## మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**కలంజ్యోతి, రుద్రంగి :** సంత్ సేవలాల్ మహారాజ్ మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శని వారం బాల్కొండ నియోజకవర్గంలోని మానాల (బడి తండా) గ్రామంలో గిరిజనులు నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి కార్యక్రమాల్లో వేముల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన గ్రామం లోకి చేరుకోగానే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు సుమారు 150 భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.

**హోమయజ్ఞంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ జన్మించింది బంజారా కుటుంబంలో అయినప్పటికీ సమాజంలో అందరికీ ఆదర్శప్రాయుడయ్యారని, సేవాలాల్ మహారాజ్ బోధనలు, సూచనలు అందరూ ఆచరించాలని సూచించారు. సేవాలాల్ సూచించిన మార్గం నేటి సమాజానికి, ముఖ్యంగా యువకులకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కమ్మర్‌పల్లి మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, రుద్రంగి మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, భీంగల్ ఎంపీపీ మహేష్, రిటైర్డ్ ఉద్యోగి నరహరి నాయక్, లక్ష్మణ్ నాయక్, తిరుపతి, వైస్ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య, కమ్మర్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ రాజారాం, గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని రాజేశం, జుల భూమన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుందర్ నాయక్, భూమానాయక్, రాందాస్, తర్య రవి, నరు నాయక్, చందర్, పీసరి రవీందర్, బోల్లోజీ రవి గంగనర్సయ్య, తాజా మాజీ సర్పంచులు , ఉప సర్పంచ్ లు, నాయకులు, యూత్ సభ్యులు గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

---

## శివంపేట, కౌడిపల్లిలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పూజలు

నర్సాపూర్ నియోజకవర్గంలో శివంపేట కౌడిపల్లి మండలాలలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని వేడుకలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో సేవాలాల్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జరగబోయే మహారాజ్ జయంతిని లంబాడా సోదరులు ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. సేవాలాల్ ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో స్వయం పాలన

**కలంజ్యోతి, చెన్నారావుపేట : చెన్నారావుపేట మండల కేంద్రంలో సిద్ధార్థ హైస్కూల్ లో స్వయం పాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈఓగా సహస్ర, ఎంఈఓగా త్రేతాశ్రీ, పాఠశాల చైర్మన్ గా జశ్వంత్, హెచ్ఎంగా తరుణ్ కుమార్, వాయిస్ ప్రిన్సిపాల్ గా కరుణాశ్రీ, ఎంపీడీవోగా ప్రసన్న, ఎంపీఓగా భరత్, డాక్టర్లుగా తిరుమల, వినోద్ కుమార్, పీఈటీలుగా అమృత, వర్షిని, ప్రియాంక, హిమబిందు వ్యవహరించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటారని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం అండం కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**



# బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చిన శ్రీలీల..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత 'ధమాకా' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుని క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుని తన నటనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. కానీ వరుస ఫ్లాప్స్ అందుకోవడంతో కొద్ది రోజులు సినిమాలకు దూరం అయింది. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి వరుస అవకాశాలతో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. గత ఏడాది 'పుష్ప-2'లో ఐటమ్ సాంగ్ చేసి తన డాన్సింగ్ క్వీన్‌గా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది.

ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ  సరసన 'VD-12' లో హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ అమ్మడు బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇవ్వనున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. కానీ అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఈ క్రమంలో.. తాజాగా, శ్రీలీల అంతా అనుకుంటున్నట్లుగానే బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఈ మేరకు ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసి బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. అయితే ఇందులో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తుండగా..రొమాంటిక్ ఫిల్మ్‌గా తెరకెక్కుతోంది.

ఈ సినిమాకు టైటిల్ ఫిక్స్ చేయనప్పటికీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కార్తీక్ ఆర్యన్ ట్విట్టర్ ద్వారా షేర్ చేశారు. ఇందులో భారీ గడ్డంతో, పొడవాటి జుట్టుతో గుర్తుపట్టలేనంతగా మారిపోయి కనిపించాడు. ఈ వీడియోలో శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ రొమాన్స్‌తో రెచ్చిపోయారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ హైప్ పెంచుతోంది. అయితే ఈ మూవీ ఈ ఏడాది దీపావళి విడుదల కాబోతున్నట్లు వెల్లడించాడు. ప్రస్తుతం శ్రీలీల పోస్ట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అది చూసిన వారంతా షాక్ అవుతూ హిట్స్ అందుకుంటున్న హీరోతో మొదటి చాన్స్ వచ్చింది ఇక బాలీవుడ్‌ను షేక్ చేస్తుందని అభిప్రాయపడుతున్నారు.

